విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మణిపూర్ దుర్ఘటనలను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - కావలి: మణిపూర్ దుర్ఘటనలను నిరసిస్తూ మంగళవారం రాత్రి కావలి పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడిన పలు ప్రజా మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మైనారిటీ క్రైస్తవ, ముస్లిమ్ సంఘాలు, దళిత బహుజన నేతలు పెద్ద ఎత్తున భారీగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ట్రంక్ రోడ్డు సెంటర్ లో మానవహారం చేశారు. పది నిమిషాలపాటు ట్రాఫిక్ స్థంభించింది. వివిధ సంఘాల బాధ్యులు భాస్కర్(న్యూ డెమోక్రసీ), సి. శారద, ప్రభావతి అమరజ్యోతి (కావలి ఉమెన్ ఫోర్స్), జైభీమ్ సంస్థ, క్రైస్తవ సంఘం నుండి థామస్, రక్షకుమార్, ఏలియా, ముస్లిమ్ సంస్థల నుండి జిలానీ, దళిత బహుజన నేతలు, ముసునూర్ మదర్సా నుండి ఫాతిమా, నూర్జహాన్ తదితర మహిళలు , స్త్రీవిముక్తి సంఘటన నుండి శ్యామల నిరసన తెలుపుతూ సందేశాలిచ్చారు. ప్రతి ఒక్క మనిషి ఈ దుర్ఘటనను ఐకమత్యంతో ఖండించి నిరసించాలని లౌకిక రాజ్యం భారతదేశంలో దేశ ప్రథమ మహిళ ఆదివాసీగా ఉన్న దేశంలో, మహిళలను పూ జించే చోట దేవతలు వి హరి స్తారని వేదాలు ఘోష స్తాయని చెప్పిన మను వాద దేశంలో క్రైస్తవ మతంలో చేరారనే నెపంతో కుకీ తెగ వారిని ఊచ కోత కోయడం, నగ్నప్రదర్శన చేయించి, గ్యాంగ్ రేప్ చేసి కుటుంబ సభ్యు లను చంపేయడం ప్రపంచ దేశాల ముందు భారతదేశం తలదించు కునేలా చేసిందని, ప్రధాని నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయకపోవడం మహిళలపై ఆయనకున్న నీచ భావానికి తార్కాణం అన్నారు. ప్రజలంతా ఏకమై బిజెపి పాలనలో దేశంలో జరుగుతున్న దారుణాలను ఎదుర్కొ నేందుకు సర్వ సన్నద్ధంతో మెలగాలని పిలుపునిచ్చారు. మణిపూర్ లో జరిగిన దురాగతాలు మరెక్కడా జరగకుండా నిరసనోద్య మాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరమ్మ, అబ్దుల్ అన్సర్, షేక్‌షఫీ, ముస్లింసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆటో వర్కర్స్ యూనియన్ రీలే నిరాహార దీక్షలు వాయిదా

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: పట్టణంలో ఆటో స్టాండ్ ల సమస్య పరిష్కారానికి చేపట్టిన రిలే నిరాహార దీక్షలు వాయిదా వేయటం జరిగిందని ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ కందుకూరు నియోజకవర్గ సమితి తెలిపింది. స్థానిక కోటారెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లా డుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వల్ల రిలే నిరాహార దీక్షలు తాత్కాలికంగా వాయిదా వేశామని త్వరలోనే తేదీని ఖరారు చేసి తెలుపుతామని పేర్కొన్నారు. ఆటో స్టాండ్‌ల సమస్య పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ కార్యదర్శి ఓంకారం, వ్యవస్థాపకులు నజీర్, ఉపకార్యదర్శి మల్లికార్జునలు పాల్గొన్నారు.

ఇండియన్ ఎపిలెప్సీ అసోసియేషన్ సెక్రటరీ జనరల్‌గా ప్రొఫెసర్ డాక్టర్ బిందు మీనన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రొఫెసర్ డాక్టర్ బిందు మీనన్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, అపోలో, స్పెషాలిటీ హాస్పిటల్ ఇండియన్ ఎపిలెప్సీ అసోసియేషన్ సెక్రటరీ జనరల్‌గా ఎన్నికయ్యారు. ఇండియన్ ఎపిలెప్సీ అసోసియేషన్ అనేది 1970లో స్థాపించబడిన ఎపిలెప్సీకి సంబంధించిన జాతీయ రిజిస్టర్డ్ బాడీ. ఫలితాలు ప్రకటించారు. 23 జులై 2023న జైపూర్‌లో జరిగిన ఎపిలెప్సీ ఇసిఓఎన్ జాతీయ సదస్సులో అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ బిందు మీనన్ మాట్లాడుతూ తన పరిశోధన, విద్య, చికిత్స, ఔట్‌రీచ్ కేర్‌లో భాగంగా మూర్ఛ వ్యాధిగ్రస్తుల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సెక్రటరీ జనరల్ పోస్ట్ చాలా ప్రతిష్టాత్మకమైనది చాలా బాధ్యతాయుతమైన పదవి మూర్ఛ వ్యాధికి సంబంధించిన కారణాల కోసం అంకిత భావంతో పనిచేయాలని వారు భావిస్తున్నారు.

జగనన్న స్వచ్ఛ సంకల్పం గోడ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: ఓగూరు గ్రామ సచివాలయం లో గ్రామ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్స్, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మొదలగు వారికి స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ఓగూరు గ్రామంలో నీటి కుళాయిలు నిర్వహణ గురించి, పారిశుధ్యం గురించి ప్రతిరోజూ ఇంటి నుండి సేకరించే తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డ్ కి తరలించి అక్కడ వేరు చేసి చెత్త నుంచి సంపద ఎలా సృష్టించాలో గ్రామస్తులకు తెలిపారు. గ్రామంను క్లీన్ ఏపీలో భాగంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలువల్లో బ్లీచింగ్ తరలించాలని రాబోయే రోజులలో వర్షాలు అధికంగా ఉండడం కావున దోమలు దరిచేరకుండా ప్రతిరోజు బ్లీచింగ్ పౌడర్ చల్లించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు అనంతరము స్వచ్ఛ సర్వేక్షన్ 2023 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాల్యాద్రి రావు సచివాలయ సిబ్బంది అంగన్వాడి ఆశ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంచాయతీకి కార్యదర్శి అవసరం లేదా?

విశాలాంధ్ర- వరికుంటపాడు: ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జరుగుతోంది. విచిత్రంగా మండలంలోని కొండాయపాలెం పంచాయతీలో మాత్రం పంచాయతీ కార్యదర్శి లేకుండానే పాలన కొనసాగుతోంది. ఎంతో కాలం నుంచి పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందించే అధికారి లేకపోవడంతో విద్యార్థులు , వృద్ధులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు అంటు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శులు నియమించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు అంటున్నారు.

ఆమ్ ఆద్మీ సర్వేపల్లి సమన్వయకర్త జైపాల్

విశాలాంధ్ర-నెల్లూరు: ఆమ్ ఆద్మీ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్తగా అప్పం గారి జైపాల్ ను నియమించినట్లు తిరుపతి పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరు గట్టు నగేష్ తెలిపారు. బుధవారం ముత్తుకూరు మండల కేంద్రంలోని హోటల్లో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లా డుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాలన ఆదర్శప్రాయంగా ఉందని, అందువల్ల ఆమ్ ఆద్మీ పట్ల దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఆదరణ పెరుగుతుం దన్నారు. కృష్ణపట్నం పోర్టు, పరిశ్రమల వల్ల ఏర్పడే సమస్యలను తెలుసుకుని పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం నూతనంగా సర్వేపల్లి నియోజకవర్గ సమన్వ యకర్తగా బాధ్యతలు చేపట్టిన జైపాల్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ వ్యవస్థాపకులు అరవింద్ కేజ్రీవాల్, రాష్ట్ర ఇంచార్జి మని నాయుడు, తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరు గట్టు నగేష్ లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ కోడివాక చందు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి పాల్గొన్నారు.

టిడిపితోనే మహిళలకు రక్షణ

విశాలాంధ్ర - కావలి: టిడిపితోనే మహిళలకు రక్షణ సాధ్యమని మహిళలు తెలిపారు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు మహాశక్తి మహిళలు బుధవారం కావలి రూరల్ మండలం సర్వాయపాలెం పంచాయతీలోని అన్ని గ్రామాలలో పర్యటించారు. మహాశక్తి వాహనంలో బయలుదేరి ఇంటింటికి కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని నిర్వహించారు. భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం గురించి వివరిస్తూ మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించినటువంటి మినీ మేనిఫెస్టోలో మహిళలకు ఉన్న సౌలభ్యాలను అందరికీ అర్థమయ్యేలా వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలంటూ ప్రజలు దీవిస్తూ ఆశీర్వదించిన పసుపు తాడులను మహాశక్తిలోని మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, కొల్లూరు అశ్విని, పసుపులేటి పద్మ, రాధమ్మ, కట్టమూరు శ్రీదేవి మరియు కావలి రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఎంపీటీసీ జంపాని శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఉప్పాల వెంకయ్య, నాగేశ్వరరావు, రమేష్, నాగేంద్రబాబు, తాత యానాది, జంపాని ప్రసాద్, కోర పొట్టయ్య, రామయ్య, సీనయ్య, వసంత్, ఎం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలకోసం దరఖాస్తు చేసుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఎ.పి.టిడ్కో (జి౩) గృహ సముదాయా లలోని వెంకటేశ్వరపురము, అల్లీపురం, అక్కచెరువుపాడు, కల్లూరుపల్లి ప్రాంతం లలో ఇదివరలో 365 చదరపు అడుగులు, 430 అడుగులు. గృహములు కేటాయిస్తామని లబ్ధిదారులలో కొంతమంది రిజిస్ట్రేషన్‌కు ముందుకు రాక గృహాలు తీసుకునేందుకు అయిష్టత చూపుతున్నారు. అయిష్టత చూపిన లబ్దిదారుల కేటాయిం పును రద్దుపరచి, సదరు లబ్దిదారుల స్థానంలో కొత్త లబ్దిదారులను ఎంపిక చేసుకునేందుకు కేటాయింపునకు సంబంధించిన సమాన ప్రక్రియ పద్ధతిని ప్రభుత్వం 05.07.2023 తేదిన జి.ఓ. ఆర్.టి.నెం.429లో తెలిపా రన్నారు. కేటాయింపు రద్దు పరిచిన 365 అడుగులు 430 అడుగులు కేటాయించుటకు దరఖాస్తులు కోరు తున్నారు. గృహ తరగతి 365 చదరపు అడుగులు ముంద స్తుగా లబ్దిదారులు రూ. 25 వేలు చెల్లించాలి. బ్యాంకు ద్వారా లోను రూ. 3,15,000 మంజూరు చేస్తారు. లబ్దిదారులు స్వంతంగా కట్టుకు నేందుకు అనుమతిం చనున్నారు. లబ్ధిదారుడు బ్యాంకు లోను కు వెళ్లకుండా రూ. 3,15,000 నాలుగు సమాన వాయి దాలలో చెల్లించ వచ్చును. గృహ తరగతి 430 చదరపు అడుగులు ముందస్తుగా లబ్దిదారులు రూ. 50,000 చెల్లించాల్సి వుంది. బ్యాంకు ద్వారా లోను రూ. 3,65,000 మంజూరు చేస్తారు. లబ్దిదారులు స్వంతంగా లబ్దిదారుడు బ్యాంకు లోనుకు వెళ్లకుండా. రూ. 3,65,000 నాలుగు సమాన వాయిదాలలో చెల్లించ వచ్చునని తెలిపారు.సొంత ఇంటి కలను నెరవేర్చుకునేందుకు ఔత్సాహం కలిగిన వారు నెల్లూరు నగరపాలక సపరిధిలో నివాసం ఉండి, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నమూనా దరఖాస్తును పూర్తి చేసి, దరఖాస్తుతో పాటు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ మరియు పాన్ కార్డు జెరాక్స్ కాపీల తోటి దరఖాస్తును తేది: 31.07.2023 లోగా నెల్లూరు, నగరపాలక సంస్థ కార్యాలయంలో సమర్పించి తిరిగి రసీదును పొందాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు.

అబ్దుల్ అజీజ్ త్వరగా కోలుకోవాలని పూజలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టీడీపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అనారోగ్యం నుం చి త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రం లోకి రావాలని కోరు కుంటూ నెల్లూరు నగరంలోని స్థానిక దర్గామిట్ట రాజరాజేశ్వరి దేవస్థానంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజా నాయుడు ఆధ్వర్యంలో బుధవారం నేతలు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి ప్రభంజనం సృష్టిం చాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అమ్మ వారిని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు నాయుడును ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పెంచలనాయుడు, గుర్దేటి చెంచయ్య, గంగాధర్ , అస్లాం, మునీర్, రసూల్, సుబ్బన్న రమణయ్య నాయుడు పద్మావతి ప్రమీలరావు, రాజే ష్, టిడిపి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీధర్ రెడ్డి గెలుపునకు నిరంతర కృషి: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తామని దొడ్డపనేని రాజానాయుడు పేర్కొన్నారు. రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పూజలు చేసిన అనంతరం ఆయన నెల్లూరులో మీడియాతో మాట్లా డుతూ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో తమకు ఎలాంటి శత్రుత్వం లేదన్నారు. 2019 ఎన్నికల్లో అబ్దుల్ అజీజ్ విజయానికి ఎంతటి కృషి చేశామో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించేందుకు అంతకంటే రెట్టింపు స్థాయి లో శ్రమిస్తామన్నారు. గతంలో శ్రీధర్ రెడ్డి వేరే పార్టీలో ఉండటం వల్ల కొన్ని చిన్న చిన్న ఘటనలు జరి గాయన్నారు. టీడీపీలో తాము సుశిక్షితులైన కార్యకర్త లమన్నారు. పార్టీ గెలుపే తమకు ముఖ్యమని ఎన్నికలు ఎప్పుడు జరిగిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెంచలనాయుడు, కనపర్తి గంగా ధర్, అస్లాం పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన

విశాలాంధ్ర - కావలి: స్థానిక ఆర్టీసి బస్టాండ్ లో బుధవారం నిర్వహించిన డయల్ యువర్ డియం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ మంది పాల్గొని తమ సమస్యలు, సూచనలు తెలియజేసారు. ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు వారి సమస్యలు, సూచనలు విని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కావలి పట్టణానికి చెందిన విజయ్ హైదరాబాద్ కు బస్సు కావాలని కోరగా, ఆత్మకూరు డిపోకు చెందిన బస్సు, కావలి మీదుగా హైదరాబాద్ వెళ్లే విధంగా ఏర్పాటుచేశామని, కావలి వాసులు ఆ బస్సులో హైదరాబాద్ కు వెళ్ళవచ్చుని డియం తెలిపారు. కప్పరాళ్ళతిప్ప కూడలి వద్ద బస్సు రాకపోకల సమయాలలో సూచిక (టైమింగ్ బోర్డు) ఏర్పాటు చేయాలని రవిచంద్ర కోరగా త్వరలో ఏర్పాటుచేస్తామన్నారు. గుడ్లదోనకు ఉదయం 6 గంటల తరువాత మధ్యాహ్నం 1 గంట వరకు బస్సు లేనందున ఇబ్బంది పడుతున్నామని గుడ్లదోన గ్రామానికి చెందిన హరి కోరగా, గురువారం నుండి 11.15 గంటలకు గుడ్లదోనకు ట్రిప్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లింగసముద్రం గ్రామానికి ఉదయం ట్రిప్ 9గంటల నుండి 9.15 కు మార్చాలని, ప్రతిరోజూ ప్రయాణించే ఉద్యోగులు, ఉపాధ్యాయుల తరపున రఘునాథ్ కోరగా వెంటనే మార్పు చేసారు. గొట్టిగుండాల సర్వీస్ పునరుద్దరించాలని గ్రామానికి చెందిన ప్రసాద్ కోరగా గత అనుభవాల దృష్ట్యా, ప్రయాణికుల ఆదరణ లేనందున బస్సు నడపడం సాధ్యం కాదని వివరించారు. దగదర్తి, బుచ్చిరెడ్డిపాలెం మధ్య ట్రిప్పుల బస్సు కావాలని తురిమెర్ల గ్రామానికి చెందిన మాలకొండయ్య కోరగా తగు చర్యల నిమిత్తం నెల్లూరు 2 డిపోకు తెలియ పరు స్తామన్నారు. తుమ్మలపెంట సెంటర్ వరకు మాత్రమే బస్సులు వస్తున్నాయని, ఊరిలోకి బస్సులు నడపాలని గ్రామానికి చెందిన షేక్ ఫరిద్ చెప్పగా సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని డియం శ్రీనివాసులు తెలిపారు. పల్లె వెలుగు బస్సులు కోరిన చోట బస్సు ఆపి, ప్రయాణికులను ఎక్కించుకోవడం, దించడం చేస్తారని, లేనిచో సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలిగిరికి చెందిన వివేక్ కు డియం హామీ ఇచ్చారు. మొత్తం మీద తమ" డయల్ యువర్ డియం" కు ప్రయాణికుల నుండి వచ్చిన స్పందన పట్ల డియం శ్రీనివాసులు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కేవీఆర్ బాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) ఎం రమేష్ బాబు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి

విశాలాంధ్ర -జలదంకి: పాఠశాలల్లో చేరకుండా ఉన్న చిన్నారులను గు ర్తించి పాఠశాలలో చే ర్పించాలని జలదంకి మండలం ఉప విద్యాధి, కారి నాగేశ్వరరావు సూచించారు. బుధవారం జలదంకి ఎంపీడీవో అధ్య క్ష తన సీఆర్పీలు, వెల్ఫేర్ అసిస్టెంట్ల తో ఎంపీడీ వో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండ లంలోని విద్యార్థులు గత సంవ త్సరం పాఠశా లలలోకి వచ్చి ఉండి,ఈ సంవత్సరం పాఠశాలలోకి రానివారిని గుర్తించా లన్నారు. ఏ కారణం చేత వారు బడికి దూర మయ్యారో గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో చేరేలా చూడాలన్నారు.స్థానిక వాలంటీర్లతో కలసి డ్రైవ్ నిర్వహించాలని సూచించారు.

రొట్టెల పండగ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈనెల 29 నుండి నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండగ సందర్భంగా దర్గా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ముందు గా ఎంపీ ఆదాల దర్గాలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. అనంతరం వివిధ విభాగాల్లో జరుగుతున్న ఏర్పాట్లను, అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు. స్నానాల ఘాట్ ను, దర్గా ప్రాంగణమును, టూరిజం బోట్ షికార్ ప్రాంతాన్ని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లా డుతూ అధికారుల ఆధ్వర్యంలో రొట్టెల పండగ నిర్వహణ ఏర్పాట్లు చక్కగా జరు గు తున్నాయన్నారు. రొట్టెల పండగకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈనెల 29 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల దర్గా కమిటీ అధికారికంగా గురువారం ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పోలు బోయిన రూప్ కుమార్ యాదవ్, జిల్లా వైసీపీ యూత్ విభాగం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, యేసు నాయుడు,35 డివిజన్ అధ్యక్షులు యాకసిరి శరత్ చంద్ర, స్వర్ణ వెంకయ్య, కార్పొరేటర్లు ఒరిసా శ్రీని వాసులు రెడ్డి, పాల్గొన్నారు.

నగర వనాల నిర్మాణంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యం: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగర వనాల నిర్మాణంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలియజేసారు. జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ రావుతో కలిసి స్థానిక అక్కచెరువు పాడు, పొదలకూరు రోడ్డు నగర వనం, అల్లీపురం తదితర ప్రాంతాల లోని అటవీ భూములను కమిషనర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో జీవ వైవిధ్యాన్ని పెంపొందించేందుకు అటవీ భూములలో వివిధ రకాల మొక్కలను సంరక్షించేలా ప్రణాళికలు రూపొంది స్తున్నామని తెలిపారు. తక్కువ నీటిని గ్రహించుకుని, వర్షాభావ పరిస్థితులను తట్టుకునే మొక్క జాతులను నగర వ్యాప్తంగా విరివిగా పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచిం చారు. స్థానిక ప్రాంతాల భూసారం, వాతావరణం, నీటి సదుపా యం తదితర అంశాల ఆధారంగా నాటాల్సిన మొక్కలను ఎంచుకోవాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ పరిధిలో భూసారం, భూగర్భజలాలు కాపాడుకునేందుకు మొక్కల పెంపకాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని కమిషనర్ సూచించారు. మొక్కల సంరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, వన సంరక్షణ కార్యక్రమంలో అందరూ భాగస్వాముల య్యేలా పోత్సా హం కల్పించాలని కమిషనర్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ సంజయ్, ఉద్యాన శాఖ అధికారి ప్రదీప్ కుమార్, ఫారెస్ట్ రేంజర్ అధికారి పాల్గొన్నారు.

గృహ నిర్మాణ శాఖను మరిచిన ప్రజలు -వినూత్న నిరసన

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రాష్ట్రంలో గృహ నిర్మాణ శాఖ ఉందా అనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ విమర్శించారు. మంత్రి జోగి రమేష్ ముఖం ప్రతిబింబం కలిగిన మాస్క్ ను ధరించి, జనసేన కార్యకర్తలు బుధవారం చిత్తు కాగితాలు ఏరుకునే వ్యక్తి వేషధారణలో నిరసన తెలిపారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కిషోర్ మాట్లాడుతూ చిత్తు కాగితాలు ఏరుకునే వాళ్లకు గృహనిర్మాణ శాఖ అప్పగిస్తే పాలన ఇలా వుంటుందని విమర్శించారు. జోగి రమేష్ కు మతిభ్రమించిందా? మద్యం సేవించి మాట్లాడాడ అని ప్రశ్నించారు. జోగి రమేష్ నేపాల్ గురా? లా, పార్టీ అవినీతిని కాపు వస్తున్నాడని విమర్శించారు. గత ప్రభుత్వాలు పూర్తిచేసిన ఇల్లు ప్రజలకు ఎందుకు ప్రజలకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఆ ఇల్లు కట్టడాల లోపాలతో ఇప్పటికే పగుళ్లు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో గృహ నిర్మాణ శాఖ నిద్రపోతుందా అని ప్రశ్నించారు. తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న వారాహి విజయ యాత్రకు వస్తున్న అనుహ్య స్పందన వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. దాంతో లేనిపోని ఆరోపణలు పవన్ కళ్యాణ్ పై చేస్తున్నారని అన్నారు. జరగనున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైసీపీ ప్రభు త్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కోల విజయ లక్ష్మి , రేణుక, హైమా, జిల్లా కార్యదర్శి ప్రశాంత్ హేమ చంద్ర యాదవ్, శరవణ, ఖలీల్, రాజా, బన్నీ, సాయి, శ్రీను, బన్నీ, వెంకీ, వరా, షారు, ఖాసిఫ్, కిషోర్, రుషి పాల్గొన్నారు.

వైభవంగా పెంచల నరసింహ స్వామి స్వాతి నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:మండలం లోని పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ వారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయ పాలక వర్గ చైర్మన్, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో ఉదయం 4 గంటలకు మూల మూర్తికి అభిషేకం, చంద నాలంకారం, ప్రత్యేక పుష్పాలంకరణ, విశేష నృసింహ హోమం కళ్యాణోత్సవం, సాయంత్రం ఆస్థాన బంగారు గరుడ సేవ ప్రధాన అర్చకులు వేదపండితుల మంత్రో చ్చారణలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఉభయ కర్తలుగా పాపకన్ను శ్రీదేవమ్మ నిర్వహించారు.

విజయ కుమారి కి నివాళులు

విశాలాంధ్ర - కావలి: జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర సతీమణి మన్నవ విజయ కుమారి మంగళవారం మృతి చెందారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇంచా ర్జ్ మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం ఆమె పార్థివ దేహాన్ని దర్శించి సంతాపం తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు, టిడిపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వేలైను త్వరిత విద్యుద్దీకరణకు ఏం చర్యలు తీసుకున్నారు?: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రైల్వే లైనుత్వర విద్యుద్దీకరణకు ఏం చర్యలు తీసుకున్నారని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి బుధవారం పార్లమెంటులో రాత పూర్వకంగా అడిగారు. పార్లమెంటుకు ముందుగా పంపిన ప్రశ్నపత్రంలో ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే లైన్ విద్యుద్దీకరణ ఏ మేరకు జరిగిందని కూడా అడిగారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రాతపూర్వకంగా సమాధానమిస్తూ ఈ ఏడాది జూన్ 30 వరకు దేశంలో 59,096 రూట్ కిలోమీటర్ల రైల్వేలైనువిద్యుద్దీకరణజరిగిందని తెలిపారు. గత తొమ్మిది ఏళ్లలో 37,011 రూట్ కిలోమీటర్ల రైల్వే లైను విద్యుద్దీకరణ జరిగిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో 3,841 రూట్ కిలోమీటర్ల రైల్వే లైను విద్యుద్దీకరణ జరిగిందని తెలిపారు. ఈ పనులు సజావుగా త్వరగా సాగేందుకు అధికారాల వికేంద్రీకరణ చేసినట్లు పేర్కొన్నారు.

మాదక ద్రవ్యాలు ప్రమాదకరం

విశాలాంధ్ర- నెల్లూరు: మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వాడిన వారు ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ బాలకృష్ణ తెలిపారు. బుధవారం ముత్తుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు ఉపయోగించడం వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. వ్యసనాలకు బానిసై యువత తప్పుడు మార్గంలో నడిచే ప్రమాదం ఉందన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లా పై కూడా అవగాహన నిర్వహించారు. మా ఫ్రెండు మాదకద్రవ్యాలు తాము ఉపయోగించమని, అలాగే వాడే వారి పట్ల దూరంగా ఉంటామని, వాడే వారి సమాచారాన్ని కూడా పోలీసు శాఖకు తెలియజేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాలు కలిగి ఉన్న, రవాణా, అమ్మిన, కొనిన వారి సమాచారాన్ని ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 1 4 5 0 0 నెంబర్లకు ఫోన్ చేసి తెల పాలని ఆయన విద్యార్థు లను కోరారు. మాదక ద్రవ్యాలు ఉప యోగించ డం వల్ల యువతలో చైతన్యం ఉండదని, పూర్తిగా జీవితాన్ని నష్టపోయే ప్రమాదం ఉందని, ఉన్నత స్థానానికి ఎదగాల్సిన విద్యార్థులు సర్వనాశనం అయ్యే ప్రమాదం ఉందని, అందువల్ల తల్లిదండ్రుల కీర్తి పరిస్థితులు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుజాత, ముత్తుకూరు సచివాలయ మహిళా సంరక్షకురాలు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించే దెవరు? - తుమ్మల దొడ్డి నివాసుల ఆవేదన

విశాలాంధ్ర- రాపూరు:రాపూరు పట్టణంలో కొన్ని సంవత్సరాల నుండి 3వ వార్డు తుమ్మల దొడ్డి వీధిలో రాపూర్ టౌన్ సగం వీధుల వర్షపు నీరు అంటే దాదాపు కొత్త పేట, సత్తెమ్మ గుంట, రైస్ మిల్ వీధి, కొలిమి వీధి, ఫ్రెం డ్స్ మెస్ వీధి మొదలగు 32 వీధుల వర్షపు నీరు, మురికి నీరు వెళ్లే తుమ్మల దొడ్డి కాలువ ఆక్రమణలకు గురై గతం లో రెండు ఎద్దుల బండ్లు వెళ్లే వెడల్పు 12 అడుగులు ఉన్న తుమ్మల దొడ్డి కాలువ ఆక్రమణ కు గురై రెండు అడుగులకు చేరుకుంది. వర్షాకాలం లో తుమ్మల దొడ్డి వీధిలో స్థిరనివాసులు వంద హిందూ కుటుంబలు, వంద ముస్లిం కుటుంబాలు మొత్తం 200 కుటుం బాలు నివసిస్తున్నాయని, 12 అడుగుల కాలువ అక్రమణ లకు గురై 2 అడుగులు కావడం తో వర్షం పడితే కాలువ అక్రమణ కు గురికావడం తో నీరు పోలేక ఇళ్ల లో వర్షపు నీళ్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. 32 వీ ధుల వర్షపు నీరు ఒకే వీధికి తుమ్మల దొడ్డి వీధికే రావడం తో నీరు ఇళ్లలోకి రావడం తో వర్షం వేస్తే 200 కుటుంబీకులు బిక్కు బిక్కు మంటు భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారని స్థానికులు తెలిపారు. ఎన్నో సార్లు సంబంధిత అధికారులకు తెలిపినా చర్యలు చేపట్టడంలేదని, కాలువ పై ఆక్రమించిన కట్టడాలను తొలగిస్తే కాలువను గతం లో వున్నట్లు కాలువ వెడల్పు వుంటే వచ్చిన వర్షపు నీరు నిల్వ వుండవని, ప్రజా ప్రతినిధులకు తెలిపినా పట్టించు కోక పోవడం ఆక్రమణ దారులు ఆక్రమించిన కాలువ ను ఆక్రమణలను తొలగించి తుమ్మల దొడ్డి వీధిలో నివాసమున్న కుటుంబీకుల ఆరోగ్య రక్షణ ప్రాణరక్షణ కల్పించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల అర్బ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ చైర్మన్ నూరేనభి సంవత్సరాలనుండి తుమ్మల దొడ్డి ఆక్రమణ కాలువ గురించి అర్జీలు ఇస్తూ ఉన్న ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఆక్రమణలు పరిశీలించి,తుమ్మల దొడ్డి లో నివా సస్తులకు రక్షణ కల్పించాలని ఎడబ్ల్యూఎం చైర్మన్ పఠాన్ ఆక్రమణ కు గురయినా తుమ్మల దొడ్డి కాలువ ఎంత వరకు ఆక్రమణకు గురి అయింది. తుమ్మ ల దొడ్డి కాలువ ఇరువైపులా షాప్స్, ఇళ్ళు కట్టిన వారికి వాకిళ్లు కాలువలపైన ఏ డిపా ర్టెంట్ వారు పర్మిషన్ ఇచ్చినా రు?ఇళ్ల, షాప్ లకు స్థలాల కాగితలలో దారి వెనుక నుంచి ఉన్న కూడా కావాలని వాకిళ్ల కాలువల పైన పెట్టుకోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. తుపాన్ వస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

మణిపూర్ లో దాడుల నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మణిపూర్‌లో క్రైస్తవ సోదరులమీద జరిగిన మారణకాండపై క్రైస్తవ సోదరులు, కార్యకర్తలతో కలసి రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కొవొత్తులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిరసన ప్రదర్శన నిర్వహించారు. మణిపూర్ లో క్రిస్టియన్ చర్చీలు, క్రిస్టియన్ మిషనరీ ఆస్తుల ధ్వంసం, అమాయక మహిళలపై అత్యాచారాలు చేయడం ఈ సంఘటన అత్యంత బాధాకరం, అవమానకరం అన్నారు. కులాలు మతాలు వేరైనా మనమంతా భారతీయులం అని, భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న ప్రాంతాలు ఉన్న భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా అందరం ఒకే కుటుంబంలాగ ముందుకు సాగే పరిస్థితి అన్నారు. కానీ ఇలాంటి సంఘటనలు కులాల పేరుతో, మతాల పేరుతో జరగటం దురదృష్టకరం అన్నారు. ఇప్పటికే భారత ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. వేలాదిమంది సైన్యాన్ని, అస్సాం రైఫిల్స్ ని మణిపూర్ కి పంపించింది. భారత ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న సంఘట నలను భారతదేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనాలకోసం కాకుండా, మణిపూర్ లో శాంతిని నెలకొల్పేందుకు చిత్తశుద్ధితో ప్రయ త్నిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

అభాగ్యులను ఆదుకోండి..

విశాలాంధ్ర -జలదంకి: వీరంతా గిరిజనులు. జలదంకి గ్రామంలోని గౌరవరం మేజర్ కరకట్ట మీద గుడిసెలు వేసుకుని నివసించేవారు. బైపాస్ రోడ్డు పుణ్యమా అంటూ రోడ్డు నిర్మాణం కోసం ఉన్నపళంగా గుడిసెలను ఖాళీ చేయించారు. ప్రస్తుతం వీరంతా జలదంకి పెద్ద చెరువు సమీపంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. రాత్రి అయితే చిమ్మ చీకటి. పురుగు, పుట్ర ఏమి వస్తాయో, ఎక్కడవిష సర్పాలు కాటు వేస్తాయో తెలియని పరిస్థితి. చిన్న పిల్లలతో నివసిస్తున్నారు.కనీసం విద్యుత్ సౌకర్యం లేకపోయినా, స్తంభాలు వేసి బజారులో వెలుతురు వుండేలా బల్బ్ లు వేయించాలని బుధవారం జలదంకి ఎంపీటీసీ కుట్టు బోయిన మాధవరావుతో కలసి జలదంకి ఎంపీడీవో శ్రీధర్ వద్ద గిరిజనులు తమ బాధలను చెప్పుకున్నారు. గిరిజనులను చూసిన ఎంపీడీవో చలించి పోయారు. చిన్న చిన్న పిల్లలతో ఎలా ఉంటున్నారంటూ వారి పరిస్థితిని ఆరా తీశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వలేదా అంటూ గిరిజనులను ఎంపీడీవో అడగగా, జలదంకి గ్రామానికి దూరంగా నెహ్రూ నగర్ కాలనీ సమీపంలో ఇచ్చారని, తామంతా జలదంకి లోని హెటలలో చిన్నచిన్న పనులు చేస్తూ జీవిస్తున్నామని, అక్కడ నుంచి రోజు రావాలంటే ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. దానికి తోడు వర్షం వస్తే ఆ ప్లాట్లనుంచి బయటకు వచ్చే వీలు లేకుండా వాగు పొంగుతోందని ఎంపీడీవోకు విన్నవించుకున్నారు. ట్రాన్స్‌కో ఏ ఈ తో కలిసి పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపిడివో హామీ ఇచ్చారు. ఎంపీటీసీ మాధవరావు సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో కి ధన్యవాదాలు తెలిపారు.

29 నుండి రొట్టెల పండుగ

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు
- ఏర్పాట్లు పరిశీలనలో కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని బారాషాహీద్ దర్గాలో ఈ నెల 29 వ తేదీ నుండి అయిదు రోజుల పాటు జరగనున్న రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ యం. హరినారాయణన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, ఎస్పి తిరుమలేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ లతో కలసి బారా షాహీద్ దర్గాను సందర్శించి రొట్టెల పండుగ సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్ల ను పరిశీలించారు. తొలుత కలెక్టర్ దర్గా ప్రదేశాన్ని పరిశీలించి భక్తుల క్యూ లైన్ల ఏర్పాట్లు గురించి దర్గా అభివృద్ధి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్, స్వర్ణాల చెరువు ఘాట్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 29 వ తేదీ నుండి అయిదు రోజుల పాటు జరగనున్న రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్నీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే రెండు విడతలుగా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి రొట్టెల పండుగ ఏర్పాట్లు పై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గత 15 రోజుల నుండి నెల్లూరు పురపాలక సంస్థ రొట్టెల పండుగ ఏర్పాట్లు పై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు ఏర్పాట్లు చేపట్టారన్నారు. అధికారులతో కలసి దర్గా ఎంట్రన్స్, ఎగ్జిట్ మార్గాలను, స్వర్ణాల చెరువు ఘాట్ల వద్ద చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చా మన్నారు. రొట్టెల పండుగ జరిగే అయిదు రోజులు పారిశుధ్య ఏర్పాట్లు పక్కాగా అమలు జరిగేలా పురపాలక శాఖ అధికారులకు ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. ఎస్పి తిరుమలేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 29 వ తేదీ నుండి 5 రోజుల పాటు జరగనున్న రొట్టెల పండుగకు సుమారు10 నుండి 15 లక్షల మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి రొట్టెల పండుగ వచ్చే అవకాశం వుందని, ఈ సందర్భం గా 2,500 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు ఏర్పాట్ల నిమిత్తం నియమిస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు నగరానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా 23 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడంతో పాటు నెల్లూరు నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విజయవాడ వైపు, చెన్నై వైపు, బుచ్చిరెడ్డిపాలెం వైపు, పొదలకూరు వైపు రూట్ల నుండి ప్రధానంగా నెల్లూరు నగరానికి వచ్చే 4 ప్రధాన రహదారులకు అనుసంధానంగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారని ఎస్పి తెలిపారు. ఈ పార్కింగ్ ప్రదేశాలు వెళ్లే రూట్ మ్యాప్ లను రొట్టెల పండగకు వచ్చే భక్తులకు తెలిసేలా ప్రధాన కూడళ్లవద్ద, రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పి తెలిపారు. అనంతరం కలెక్టర్ హరి నారాయణన్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ తో కలసి పొదలకూరు రోడ్డు, తెలుగుగంగ కాలనీ లోని ప్రసార భారతి కార్యాలయం వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రదేశాన్ని, విఆర్ కళాశాల గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలిచ్చారు. కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ హిమవ తి, ఆర్డిఓ మలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలా దేవి,ఆర్ అండ్ బి, మునిసిపల్ శాఖ, ఎస్పిడిసిఎల్, ఇరిగేషన్ ఎస్ఈ లు గంగాధర్, సంపత్ కుమార్, వెంకట సుబ్బ య్య, కృష్ణమోహన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టరు పెంచల య్య, ఆర్టిసి ఆర్.ఎం శేషయ్య, మత్స్యశాఖ జెడి నాగేశ్వర రావు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖాధికారి సాయి కృష్ణ, రూరల్ తహశీల్దారు సుబ్బయ్య పాల్గొన్నారు.

ఎన్ డిసిసి బ్యాంక్ ఖాతాదారు సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లో ఈనెల 10 వతేదీ జరిగిన జగనన్న స్పందనలో ఎన్ డిసిసి బ్యాంక్ మేనేజర్ కు దాఖలు చేసిన ఫిర్యాదు పై మంగళవారం ఎన్ డిసిసి బ్యాంక్ ఎ జీఎం చంద్రశేఖర్ , రాపూరు సబ్ డివిజనల్ శాఖ అధికారి వి. రవికుమార్, రాపూరు బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదుకు పరిష్కారం చూపారు. సమస్య పరిష్కారం నిమిత్తం ఎన్‌డిసిసి బ్యాంకు రాపూరు బ్రాంచ్‌కు వచ్చి అక్కడి రికార్డులను పరిశీలించి రాపూరు పిఎసిఎస్‌సి ఈఓ ని విచా రించి తను కట్టాల్సిన డబ్బులలో 50 వేల రూపాయలను కట్టించుకొని మిగిలిన మొత్తం ఒక వారం రోజులు లోపల చెల్లించాలని తెలిపారు. ఫిర్యాదు దారునుండి వెంకటేశ్వర్లు- పచ్చ నవనీతమ్మని గిలకపాడు గ్రామంలో వారి ఇంటి వద్దకు వచ్చి ఫిర్యాదుపై విచారించారు. స్పంద న విచారణపై తమ అసంతృప్తిని తెలిపారని అధికారులు పేర్కొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన హోంగార్డు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: హోంగార్డు మునీర్ బుధవారం విధులకు ఇంటి నుండి పోలీస్ స్టేషన్ కు వెళు తున్న సందర్భంలో మార్గమధ్యం లో ఒక సెల్ ఫోన్ దొరికింది. ఆ సెల్ ఫోన్ ద్వారా ఫోన్ చేసి వారి సెల్ ఫోన్ తన వద్ద ఉందని వారికి తెలిపారు. సెల్‌ఫోను పోగొట్టుకున్న బాధితురాలు విశ్రాంత ఏఎస్ఐ సతీమణి వారి బంధువుల ద్వారా సెల్ ఫోన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా హోం గార్డు మునీర్ కు ధన్య వాదాలు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేసినందుకు కందుకూరు పోలీసు సిబ్బంది మునీర్ ను అభినందించారు.

ఎన్నికలప్పుడే రాజకీయాలు: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎన్నికలప్పుడే రాజకీయాలని, మిగతా సమయంలో ప్రజల సంక్షే మం, అభివృద్ధి పైనే తాము దృష్టి కేంద్రీకరిస్తున్నామని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలి పారు. రానున్న ఎన్ని కల లోపు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడమే లక్ష్యంగా ఉంచుకొని ముందుకెళుతున్నామని చెప్పారు. మంగళవారం అమరావతిలో సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసినప్పుడు అవసరాలను తెలిపితే వాటికి అవసరమైన నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. నెల్లూరు 27వ డివిజన్ డివిజన్ ఇన్‌చార్జ్ సన్నపురెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 20 లక్షల రూపాయలతో రోడ్లకు, డ్రైన్లకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ డివిజన్లో నాలుగు కోట్ల రూపాయలతో పనులు చేపట్టామని తెలి పారు. ఇంకా ఏమైనా ఉంటే వాటిని కూడా పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఎక్కువగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించామని తెలిపారు. అవినీతి లేకుండా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. మన రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేసేందుకు వారు యత్నిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు, వైసిపి నేతలు స్థానిక నేతలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట: బిజెపి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: దేశ వ్యాప్తంగా రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసేల వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఉందని, బిజెపి నేత కర్నాటి ఆంజనేయ రెడ్డి అన్నారు. నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల ద్వారా నేరుగా, రైతుల అకౌంట్లోనే నగదు జమ అవుతున్న ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా దాటవేసే ధోరణి వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆర్థిక సంఘం నిధులను సర్పంచుల ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు.

సుధాకర్ రెడ్డి చిరస్మరణీయుడు

విశాలాంధ్ర- నెల్లూరు: అనారోగ్యంతో మరణించిన నెల్లూరు సుధాకర్ రెడ్డి చిరస్మరణీయుడని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు. నెల్లూరు సుధాకర్ రెడ్డి సంతాప సభ బుధవారం ముత్తుకూరు మండలంలోని పంట పాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి ముత్తుకూరు మండల పరిధిలో జరిగిన అనేక భూ పోరాటాల్లో పాల్గొన్నాడన్నారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారన్నారు. ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటు అన్నారు. అనంతరం ఏఐటీయుసి రాష్ట్ర నాయకులు శంకర్ కిషోర్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాల పట్ల ప్రజల పక్షాన నిలబడి అనేక ఆందోళనలు చేశారన్నారు. రైతులు పక్షాన నిలబడి రైతులు సమస్యలు పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసిన వ్యక్తి సుధాకర్ రెడ్డి అని రైతు సంఘం జిల్లా నాయకు లు షాన్ వాజ్ తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు అన్నివేళలా పార్టీ అండగా ఉంటుంద న్నారు. సీపీఐ సర్వేపల్లి నియోజకవర్గ కన్వీనర్ కోమారి నందయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఎప్పుడు చనిపోరని వారి ఆశయాల రూపంలో జీవించే ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, సుధాకర్ రెడ్డి సోదరుడు నెల్లూరు రమణారెడ్డి పాల్గొన్నారు.

వావిలేటిపాడు ముస్లింపాళెం సమస్యల పరిష్కారానికి కృషి: మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం 12వ డివిజన్ వావిలేటిపాడు పరిధిలోని ముస్లింపాళెం ప్రాంతంలోని స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నగరపాలక సంస్థమేయ స్రవంతి జయవర్ధన్ తెలిపారు. స్థానిక డివిజన్ లోని ముస్లింపాళెం ప్రాంతంలో స్థానికులతో కలిసి మేయర్ బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానికులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ స్థానికంగా విద్యుత్ స్థంబాలు శిధిలావస్థకు చేరుకొని ఏ క్షణమైనా పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రమాదకర స్థాయిలో ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించి కొత్త స్థంబాలను ఏర్పాటు చేయాల్సిందిగా మేయర్ అధికారులను ఆదేశించారు. డివిజన్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో విద్యుత్ దీపాలు వెలిగేలా నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చోట కొత్త విద్యుత్ దీపాలను అమర్చాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో డివిజన్ లోని అన్నీ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. డ్రెయిన్ కాలువలలో పూడిక తీత, సిల్ట్ తొలగింపు పనులను ప్రణాళికా బద్దంగా నిర్వహించి దోమల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలు మంగళవారం ముగిశాయి. మొత్తం 15 మ్యాచ్ లు బాల బాలికల సెమీ ఫైనల్ ఫైనల్స్ నందు సింగిల్స్ డబుల్స్ మిక్సడ్ డబుల్స్‌లో పోటీలు జరిగాయి. బుధవారం జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయా డెయిరీ చైర్మన్ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాడ్మింటన్ ఇండోర్ స్టేడియం మరమ్మతులకు ఆధునీకరించుటకు సుమారు 2 కోట్ల రూపాయలను ప్రభుత్వం ద్వారా గ్రాంట్ ఇప్పించడానికి నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. ఇండోర్ స్టేడియంను ఆధునీకరించి అంతర్జాతీయ స్థాయి పోటీలు ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. మొగాళ్లపాలెం లోని ఇండోర్ స్టేడియంలో బాడ్మింటన్ అకాడమీని తీసుకువచ్చి జిల్లా క్రీడాకా రులకు మంచి అవకాశాలు కల్పిస్తామ న్నారు. ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసి యే షన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకనాథ్ మాట్లాడుతూ ఉమ్మడి 13 జిల్లాల నుండి 250 మంది క్రీడాకారులు 75 మంది టెక్నీకల్ ఆఫీసియల్స్ కోచ్ లు, టీం మేనేజర్స్ పాల్గొనడం చాలా గొప్ప విషయ మన్నారు. కరోనా తర్వాత సీఎం జగన్మోహన్ రెడ్డి క్రీడల పట్ల తీసుకున్న నిర్ణయాలు వల్ల ఈ రోజు ఒక సీఎం కప్, రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లీగు పోటీలు నిర్వహించి క్రీడాకారుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారని తెలిపారు. ఇంకొక్క అడుగు ముందుకేసి గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఆడుదాం ఆంధ్రా అనే ఒక కొత్త కాన్సెప్ట్ తో ప్రతి గ్రామాన, మండ లాన, జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి పోటీలను మొత్తం 3 లక్షల క్రీడాపోటీలను నిర్వహిం చేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. సెప్టెంబర్ లో విజయవాడ లో ఏపీ సీఎం జగన్స్ యునెక్స్ సన్ రైజ్ అల్ ఇండియా సబ్ జూనియర్ బాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తామన్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు దూడల సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో బాడ్మింటన్ క్రీడను మరింత విస్తరింప చేసేందుకు చర్యలు చేపడుతా మన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంపియన్షిప్ కార్య నిర్వాహక కార్యదర్శి నిమ్మల వీర వెంకటేశ్వర్లు, అసోసియేషన్ కోశాధికారి వెంకట శ్రీకాంత్, సభ్యులు రామ్మోహన్, వరప్రసాద్, సీనియర్ బాడ్మింటన్ క్రీడాకా రులు కోట సూర్య నారాయణ, అర్బన్ ఆర్య వైశ్య అధ్యక్షులు పేర్ల సీతారామా రావు, చీఫ్ కోచ్ ఎతిరాజ్, కోచ్‌వెంకటేష్ పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికే చెరువులు తలపిస్తున్న మెయిన్ రోడ్డు: టిడిపి

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్: వేదాయ పాలెం సెంటర్ దగ్గర చిన్నపాటి వర్షానికి కేశవ నగర్ లో మెయిన్ రోడ్డు పూర్తిగా గుంటలమయమై చెరువుల తలపిస్తూ నీళ్ల నిలబడి ప్రమాదకర పరిస్థితి ఉంది. అనేక యాక్సిండ్లకు కారణం అవుతున్న పట్టించుకోని అధికా రులు వైసీపీ నేతలు పై, సమస్యపై నిరసిస్తూ స్థానిక 26వ డివిజన్ ఇంచార్జ్ గాలాజు శివా చారి ఆధ్వర్యంలో స్థానిక 28 డివిజన్ కార్పొరేట ర్ చక్కా సాయి సునీల్ , 28వ డివిజన్ ఇంచార్జ్ రమేష్ నాయుడు, 24వ డివిజన్ టిడిపి నాయకులు అరవ బాబు, స్థానిక ప్రజలు, టిడిపి నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. శివా చారి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ పార్లమెంటు సభ్యులు రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి కనీసం ఆ రోడ్డు వైపు చూసి చూడనట్టు ఉండడం బాధాకరమని తక్షణమే స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు.

నేడు బిఎల్‌ఓ లకు శిక్షణ: టిడిపి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఓటర్ల వెరిఫికేషన్ లో భాగంగా బిఎల్‌ఓ లకు శిక్షణ ఇవ్వనున్నట్లు రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి తెలి పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటగిరి మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కురుగొండ్ల రామకృష్ణ, నియోజకవర్గ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రాపూరు మండలం లోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జిలు, బూత్ ఏజెంట్లు అందరూ తప్పనిసరి గా పాల్గొనాలని కోరారు. శిక్షణకు వచ్చే బిఎల్‌ఏలు వారి స్టాంపు సైజు ఫొటో తెచ్చుకోవాలని దందోలు వేంకటేశ్వ రరెడ్డి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ పనితీరు అద్భుతం

ఎస్సీ ఎస్టీ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాకి శ్రీనివాసులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్రంలో వివిధ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రభుత్వ పని తీరు అద్భుతంగా ఉంద ని సీమాంధ్ర ఎంఆర్‌పీ ఎస్ గౌరవ అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ , బీసీ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాకి శ్రీనివాసులు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రభుత్వ పనితీరు మెరుగ్గా ఉందన్నారు. జిల్లా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమన్వయంతో ప్రతి ఒక్కరిని కలుపు కొని రైతులు ప్రజలకు అత్యున్నత సేవలు అంది స్తున్నా రన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని వారి కి తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలి పారు. జిల్లాలో మాదిగలకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం ఆలోచించి మాదిగలకు నామినేటెడ్ పోస్టు ఇవ్వా లని కోరారు. ఈ కార్యక్రమంలో బద్దెపూడి వెంకట్రావు, రఘు, తాడిపర్తి రఘు కనికేశ్వరరావు, కామే శ్వర రావు, అలిగిలి చెన్నయ్య, ఇమ్మానుయేల్, రియాజ్ పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

- రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ శేషారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్రంలో విద్యుత్తు ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు నెల్లూ రు జిల్లాలో కూడా గురువారం నుంచి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కో చైర్మన్ శేషారెడ్డి ప్రకటించారు. నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికు లకు కనీస వేతనాలు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. 14వ పిఆర్సి ప్రకారం వేతనాలు చెల్లించాలని, 1-4- 2022 నుంచి తమకు డీఏలు చెల్లించాల్సి ఉందన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ధ్వజ మెత్తారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆగస్టు పది నుం చి నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో జేఏసీ చైర్మన్ పి శ్రీనివాసులు, దామోదర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రఫీ , మురళి, విక్టర్ పాల్గొన్నారు.

రాపూరు తహశీల్దారు ప్రసాద్‌ను కలిసిన ఎఎంసి వైస్ చైర్మన్

విశాలాంధ్ర-రాపూరు: రాపూ రు మండల తహశీల్దారుగా పొదల కూరు నుండి సాధా రణ బదిలీపై బాధ్య తలు చేపట్టిన ప్రసాద్‌ను మంగళ వారం రాపూరు మండల వైసిపి నాయకులు మండల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి వేంకటేశ్వర్లు, రాపూరు సచివాలయ కన్వీ నర్లు మాదమాల పిచ్చిరెడ్డి, దమ్మయి రమ ణయ్య, రాపూరు మేజర్ పంచా యతీ మాజీ సర్పంచ్ పిట్టబోయిన వెంకట సుబ్బయ్య, తదితరులు మర్యాద పూర్వకంగా కలసి మండల విషయాల పై చర్చించారు.

ఎన్నికల కమిషన్‌కు, కలెక్టర్ కు కనిపించని జనసేన

- అధికారుల వైఖరిని ఆక్షేపించిన జనసేన నేత దేగల దొరస్వామి నాయుడు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కలెక్టర్ కి, ఎన్నికల అధికారికి కందుకూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ కనపడటం లేదు. అధికారపక్ష ధోరణిలో ప్రభుత్వానికి వత్తాసు పలికే విధంగా అధికారులు నిర్లక్ష్యం ఉంది .ఈ మేరకు జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దేగల దొరస్వామి నాయుడు బుధవారం ఒక ప్రకటనలో అధికార వర్గాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కందుకూరు నియోజకవర్గం 109 హౌస్ టు హౌస్ ఓటర్ల సర్వే డ్రైవ్ లో భాగంగా అన్ని పార్టీలకు సమాచారం ఇచ్చినటువంటి కలెక్టర్, ఎన్నికల అధికారిగా ఉన్న కలెక్టర్ వెలగపూడి బాసులు ఇచ్చిన ప్రకటనలో అన్ని పార్టీల పేర్లు ఉండి రిజిస్టర్ అయిన జనసేన పేరు ప్రస్తావించకపోగా ఒక పార్టీకి సంబంధించి ఓటర్ల సర్వేకి మాకు ఆహ్వాన అందించకపోవడం ఎంతో అవమానకరమైన విషయం అన్నారు. అధికార పక్షానికి తొత్తులుగా పనిచేస్తున్న అధికారులు ఉన్నంతకాలం ఇది విప్లవాత్మక పరిస్థితులుగా మారే అవకాశాలు కూడా ఉంటాయన్నారు. ఒక గౌరవమైన ఉద్యోగంలో ఉండి ఇలాంటివి ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గంలో 0 నెంబర్ తోటి 74,589 ఓట్లు నమోదయినట్లుగా తెలుస్తుంది. ఈ విధంగా దొంగ ఓట్లు నమోదు చేసుకుంటుంటే కనీసం వాటిపై రాజకీయ పార్టీలు స్పందిస్తాయి. ప్రభుత్వాలు అధికారంలో ఈరోజు ఉండొచ్చు లేకపోవచ్చు.కానీ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారు వారి సర్వీసంతా వుంటారు.రాజకీయ పార్టీలు అధికారంలో ఉండేది ఐదు ఏళ్లే. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ముప్పై ఏళ్లకు పైగా విధుల్లో వుంటారని గమనించాలి.అధికారులు ఈ విధంగా చేయడం చాలా బాధాకరం. కానీ ఎందుకు ఈ విధంగా జనసేన పార్టీ పేరు రాలేదు అని ఒక జిల్లా సంయుక్త కార్యదర్శిగా నేను స్థానిక తహశీల్దారుకి ఫోన్ చేస్తే కనీసం ఫోన్ లిఫ్ట్ చేసి సమాధానం చెప్పే పరిస్థితుల్లో కూడా తహశీల్దారు లేరు. ఇలాంటి పోకడలను జనసేన సహించదని హెచ్చరిస్తున్నామన్నారు.

రెడ్ క్రాస్ క్యాన్సర్ ఆస్పత్రిలో అధునాతన లైనర్ ఆక్సిలేటర్ మెషిన్ ప్రారంభం

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ నందు రేడియేషన్ థెరఫీ కోసం అత్యాధునికమైన పూర్తి సాంకేతిక పరిజ్ఞానం కలిగిన అధునాతన లైనర్ ఆక్సిలేటర్ మెషిన్‌ను టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి చే ప్రారంభించనున్నారు. ఈ పరికరం ద్వారా ప్రజలకు అధునాతన రేడియేషన్ చికిత్స ను రేపటి నుండి అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇకపై నెల్లూరు రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ లో అన్ని విభాగాలు కలిగిన పూర్తి స్థాయి అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ హాస్పిటల్ గా ప్రజలకు అందుబాటులో ఉండనుంది. సిటి స్కాన్, కొత్త రేడియేషన్ వార్డు ఐసియు విభాగంను కూడా ప్రారంభిస్తున్నారు. వీటితో పాటుగా ఎంఎస్ సాంబ్ కార్ప్ ఎనర్జి ఇండియన్ లిమిటెడ్ దాతృత్వంతో సుమారు కోటి రూపాయల ఖర్చుతో 150 కెవిఎ సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ సిస్టం ను క్యాన్సర్ హాస్పిటల్ హాస్పిటల్ కు బహుకరించారు. దీన్ని ప్రారంభించడం కూడా జరుగుతోంది. ఒంగోలు కిరణ్ కుమార్ రెడ్డి వారి దాతృత్వంతో హాస్పిటల్ లో ఉన్న క్యాన్సర్ బాధితులకు సరిపడ తాగు నీరు అందించేందుకు ఆర్‌వోప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ సేవలను హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకురానున్నారు.

'మహాశక్తి'తో మహిళల భవిష్యత్తుకు గ్యారెంటీ: బొల్లినేని

విశాలాంధ్ర- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరి లో బొల్లినేని క్యాంప్ కార్యాలయంలో ఉదయగిరి మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామా రావు ఆధ్వర్యంలో నియోజక వర్గ మహిళా మణులతో మహా శక్తి కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన 'మహా శక్తి' పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను మహా శక్తి వంతులుగా చేయాలనే లక్ష్యంతో, ఆలోచన చేసారన్నారు. 'మహాశక్తి' పథకం ఉద్దేశ్యాన్ని రాష్ట్రంలోని మహిళల దృష్టికి తీసుకెళ్ళి చైతన్య పరచాలనే సంకల్పం తో నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకు వెళతామన్నారు. తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15000, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళల కు ఉచితంగా బస్సు ప్రయాణం వంటి హమీలను బాబు గారు మహిళలకు కోసం మ్యాని ఫెస్టోలో ప్రవేశ పెట్టడతామన్నారు. మహాశక్తి మహిళల భవిష్యత్తు కు గ్యారంటీ అని రామారావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరి కృష్ణ, నియోజవర్గ, పార్లమెంటు, మండల పార్టీ మహిళా నేతలు పాల్గొన్నారు.

50 డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని 50వ డివిజన్ కొండూరు వారివీధి, శ్రీనివాసపురం, మెట్లరేవు, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వంను 139వ రోజు నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. నగర నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతే ముఖ్యంగా మొదటి విడత కింద 1000 సి.సి.కెమెరాలు అమర్చి సచివాలయాలకు అనుసంధానం చే యబోతున్నా మని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డి ప్యూ టీ మేయర్ ఎం.డి.ఖలీల్‌అహ్మద్, కార్పొరేటర్ గుంజి జయలక్ష్మి, ఏ.పి. ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏపీ 662 పాఠశాలలను పీఎం-ఎస్‌హెచ్‌ఆర్ఐ కింద గుర్తించడం వాస్తవమేనా?

- రాజ్యసభలో ప్రశ్నించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పార్లమెంట్ లో రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎం-ఎస్‌హెచ్ఆర్ఐ) లక్ష్యాలు ఆంధ్రప్రదేశ్ లోని 662 పాఠశాలలను పీఎం-ఎస్‌హెచ్ఆర్ఐ కింద గుర్తించడం వాస్తవమేనా? గుర్తించిన పీఎం-ఎస్‌హెచ్ఆర్ఐ పాఠశాలల్లో అందించబోయే సౌకర్యాల వివరాలు, ఈ 662 పాఠశాలల కోసం అంచనా వేసిన వ్యయం ప్రాజెక్ట్ ఎప్పటిలోపు పూర్తవుతుంది?' అని రాజ్యసభలో సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించాడు. స్పందించిన కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి 7 సెప్టెంబర్ 2022న ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పేరుతో కొత్త కేంద్ర ప్రాయోజిత పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ పాఠశాలలు జాతీయ విద్యా విధానం 2020 అమలును ప్రదర్శిస్తాయని, నిర్దిష్ట కాల వ్యవధితో పాటు ఆదర్శవంతమైన పాఠశాలలుగా అవతరిస్తాయన్నారు. ఇతర పాఠశాలలకు కూడా నాయకత్వం వహిస్తాయన్నారు. అధిక నాణ్యత గల విద్యను అందించడంలో, వారి సంబంధిత ప్రాంతాలలో వారు నాయకత్వం వహించేలా సమానమైన సంతోషకర మైన పాఠశాల వాతావరణంలో పిల్లల విభిన్న నేపథ్యం, బహుభాషా అవసరాలు, విభిన్న విద్యా సామర్థ్యాలను చూసు కుంటుందన్నారు. ఎన్ఇపి 2020 దృష్టి ప్రకారం వారి స్వంత అభ్యాస ప్రక్రియలో వారిని చురుకుగా పాల్గొనేలా చేస్తుందన్నారు. పీఎం- ఎస్‌హెచ్ఆర్ఐ పాఠశాలల ఎంపిక మొదటి దశలో మొత్తం 662 పాఠశాలలు ఏపీ నుండి ఎంపికైన విషయం వాస్తవమే అన్నారు. పీఎం-ఎస్‌హెచ్ఆర్ఐ స్కీమ్‌లో ప్రధానంగా విద్యను అందించేందుకు ఈ పద్ధతులను ఉపయోగించి నాణ్యత ఆవిష్కరణ (లెర్నింగ్ ఎన్‌హాన్స్‌మెంట్ ప్రోగ్రామ్, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్, ఇన్నోవేటివ్ బోధనలు, బ్యాగ్‌లెస్ రోజులు, స్థానిక కళాకారులతో ఇంటర్న్‌షిప్‌లు, సామర్థ్య నిర్మాణం మొదలైనవి).విద్యా హక్కు చట్టం కింద లబ్దిదారుల ఆధారిత హక్కులు అన్నారు. వార్షిక పాఠశాల గ్రాంట్లు (కాంపోజిట్ స్కూల్ గ్రాంట్లు, లైబ్రరీ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్), బాలవాటిక ఫౌండేషన్ అక్షరాస్యత సంఖ్యా శాస్త్రంతో సహా బాల్య సంరక్షణ విద్య, ప్రత్యేక అవసరాలు కలిగిన బాలికలు పిల్లలకు సురక్షితమైన తగిన మౌలిక సదుపాయాల సదుపాయంతో సహా ఈక్విటీ చేరిక, విద్యార్థుల కు అందించే సబ్జెక్టుల ఎంపికలో ప్రోత్స హించడం, ఉపాధ్యా యులు విద్యార్థుల మధ్య భాషా అవ రోధాలను తగ్గించడంలో సహాయపడ టానికి సాంకేతిక జోక్యాలను ఉపయో గించి మాతృ భాషను బోధనా మాధ్యమంగా ప్రోత్సహించడం, డిజిటల్ బోధనా శాస్త్రా న్ని ఉపయోగించడం కోసం ఐసిటి, స్మార్ట్ తరగతి గదులు, డిజిటల్ లైబ్రరీలు ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, వృత్తి పరమైన జోక్యాలు, ముఖ్యంగా స్థానిక పరిశ్ర మతో ఇంటర్న్‌షిప్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలను మెరుగుపరచడం. అభివృద్ధి ప్రాజెక్ట్ లు, సమీప పరిశ్రమతో నైపుణ్యాల మ్యాపింగ్ తదనుగు ణంగా కోర్సులు, పాఠ్యాంశాలను అభివృద్ధి చేయడం, ఆంధ్రప్రదేశ్‌లో, పీఎం-ఎస్‌హెచ్ ఆర్ ఐ కింద గుర్తించబడిన 662 పాఠశాలల కోసం 2023-24 సంవత్సరానికి రూ.35,485.80 లక్షలు (కేంద్ర వాటాగా రూ.21291. 48 లక్షలు రాష్ట్ర వాటాగా రూ.14194. 32 లక్షలు) ఆమోదించామని తెలిపారు.

మణిపూర్ అల్లరల్లను మతాలకి అంట కట్టిన రూరల్ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి: బిజెపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మణిపూర్ అల్లర్లను మతాలకి అంట కట్టిన రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి లాంటి కుహనా వాదులను ఓడించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు. క్రిస్టియన్లకు అన్యాయం జరిగినట్లు తప్పుడు సంకేతాలు ఇచ్చినందుకు హిందువులకు బేషరతుగా రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బిజెపి నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. బిజేపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో భరత్ కుమార్ మాట్లాడుతూ మణిపూర్‌లో రెండు తెగలు పట్ల జరుగుతున్న అల్లర్లను స్వార్థ రాజకీయాలకు కొంతమంది వినియోగించుకుంటున్నారన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని, ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకొని వాస్తవాలు వక్రీకరించి ప్రచారం చేస్తున్నారనీ భరత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి క్రిస్టియన్ ఫాదర్ లతో కొవ్వొత్తుల ర్యాలీ పెట్టి క్రిస్టియన్‌లకు మణిపూర్‌లో అన్యాయం జరిగినట్లు ఆయన చిత్రీకరించారు. వాస్తవానికి హిందువులు అధిక సంఖ్యలో ఉండే మైథియి తెగ వారికి అన్యాయం జరిగిందని, అందుకు భిన్నంగా రూరల్ ఎమ్మెల్యే తప్పుడు సంకేతాలు ఇచ్చారని, ఇలాంటి వారిని ఓడించాలని భరత్ కుమార్ పిలుప నిచ్చారు. బిజెపి నేత మిడతల రమేష్ మాట్లాడుతూ మణిపూర్ సంఘటనలకు క్రిస్టియన్లతో కలిసి మతం రంగు పులిమి తప్పుడు సంకేతాలను సమాజంలో కి పంపినందుకు వెంటనే హిందూ సమా జానికి రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హిందువుల ఓట్లు అవసరం లేదని ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితమైతే రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి హిందువుల ఓట్లువేయ కుండా తాము ప్రయత్నిస్తామన్నారు. మణిపూర్ ఆందోళనలో క్రిస్టియన్ల తో కొవ్వొత్తుల కార్యక్రమం ఎమ్మెల్యే సొంత కార్యక్రమమా? లేక టీడీపీ, ప్రధాని మోడీకి మణిపూర్ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రూరల్ ఎమ్మెల్యే చేత చేయించిన కార్యక్రమ మా? నెల్లూరు ప్రజలకు వివరణ ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు, వై రాజేశ, జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజు, యువ మోర్చా అధ్యక్షులు అశోక్ నాయుడు, గిరిజన మోర్చా అధ్యక్షులు ప్రసా దు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.